

ప్రతి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

శుక్రవారం,5 డిశంబర్ 2025

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

8 పేజీలు


## ఏపీలో చలన చిత్ర పరిశ్రమ

# అభివృద్ధికి కృషి చేస్తాం

-రాజమహేంద్రవరంలోని ప్రసాదిత్య మాల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సారథి సినిమాస్ ప్రారంభోత్సవంలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తామని మంత్రి కందులదుర్గేష్‌అన్నారు.గురువారం రాజ మహేంద్రవరంలోని ప్రసాదిత్య మాల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సారథి సినిమాస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.రాజమహేంద్రవరం నగరం పర్యాటకం, సంస్కృతి మరియు వినోదరంగాల్లో మరింత అభివృద్ధి చెందేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ఏపీలో సినిమా రంగ అభివృద్ధికి తొలిమెట్టుగా ప్రసాదిత్యమాల్ ను భావిస్తున్నామన్నారు.రాష్ట్రంలో చలనచిత్ర అభివృద్ధికి అవసరమైన స్టూడియోలు, రీరికార్డింగ్ థియేటర్లు, డబ్బింగ్ థియేటర్లు తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్న ఆలోచనలో ఉన్నక్రమంలో సారథి సినిమాస్‌తో ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. ఏపీలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలో కొత్తఫిల్మ్‌పాలసీ తీసుకొస్తున్నా మని ఈ క్రమంలో సినిమా రంగ పురోగతికి అవసరమైన అనేక విభాగాలు ఏపీకి రావాలని కోరుకుంటున్నామని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. సినిమా రంగ ఉన్నతికి అన్ని విధాల అండగా ఉంటామని మంత్రి దుర్గేష్ భరోసానిచ్చారు. రాజమహేంద్రవరం నగరంలో కమర్షియల్ కాంప్లెక్స్ తో పాటు అద్భుతమైన మల్టీప్లెక్స్ ఏర్పాటు చేసిన ప్రసాదిత్యమాల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. డాల్బీ అట్మాస్ వంటి లేటెస్ట్ టెక్నాలజీతో కూడిన ఈ స్క్రీన్స్‌లో సినిమా

- తరువాయి 2లో..

## అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలు 2026 ఏర్పాట్లపై

# జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం





**సఖినేటిపల్లి,మేజర్‌న్యూస్:** అంతర్వేదిలో వేంచేసి యున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్స వాలు అంగరంగ వైభవంగా నిర్వ హించేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో భక్తులకు ఎటు వంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. గురువారం అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఉత్సవాలు 2026 ఏర్పాట్లపై అధికారులు ప్రజాప్రతినిధు లతో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరొందిన అంతర్వేది క్షేత్రం మహిమాన్వితమైనదన్నారు.ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో విరాజిల్లుతున్న నర్శింహుని క్షేత్రాలలో ఇదిపురాణప్రసిద్ధి చెందిందన్నారు.శ్రీలక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణానికి రాష్ట్రం నలుమూలల నుంచి వేలా దిగా భక్తులు తరలివస్తారన్నారు. స్వామివారి కల్యాణంలో భక్త కుటుం బాల వారే కర్తలుగా శుభ కార్యక్రమం జరిపించడంలో ముఖ్య భూమిక పోషిస్తు న్నారన్నారుఏటా మాఘ మాసంర్రో శుద్ధ సప్తమి (రథసప్తమి) నుంచి తొమ్మిది రోజులపాటు క్షేత్రంలో లక్ష్మీనరసింహుని దివ్య తిరుకల్యాణ మహోత్స వాలు కనుల పండుగగా సాగుతాయన్నారు. ఏడాది 2026 జనవరి 25 నుండి ఫిబ్రవరి రెండో తేదీ వరకు శ్రీ స్వామివారి దివ్య కళ్యాణ

- తరువాయి 2లో..

## మావోయిజం వద్దు -

# అభివృద్దే ముద్దు

- మావోయిస్టులకు వ్యతిరేకంగా గిరిజన యువత నినాదాలు
- చింతూరులో భారీ ర్యాలీ నిర్వహించిన గిరిజన యువత



**చింతూరు,మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్ కేంద్రంలోగురువారం మావోయిస్టులకు వ్యతిరేకంగా గిరిజన యువత భారీ ర్యాలీ నిర్వహించారు.మావోయిజం వద్దు అభివృద్ధి ముద్దు, ఇన్ ఫార్మర్ల నెపంతో అమాయకులను చంపొద్దు అని నినాదాలు చేశారు. చింతూరు బస్టాండ్‌నుండి మెయిన్ సెంటర్ మీదుగా చింతూరు శబరి బ్రిడ్జి వరకు నినాదాలుచేస్తూర్యాలీ నిర్వహించారు. అమాయకులైన ఆదివాసీలను ఇన్ఫార్మర్ల నేపంతో హత్యలు గావిస్తున్న మావోయిస్టులను పూర్తిగా వ్యతిరికించారు.అభివృద్ధికి అడ్డుపడుతూ అనేక విధ్వంసాలకు పాల్పడుతున్నారని దీనివలన గిరిజన గ్రామాలకు రోడ్డు, బస్ సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.

- తరువాయి 2లో..

## సంక్రాంతి సందడి

# మొదలైందా..?

-మెట్టలో జోరుగా పేకాటలు
-వారం రోజులుగా పోలీసులు పేకాట స్థావరాలపై వరస దాడులు
-స్థానిక అధికారులు పర్యవేక్షణ ఉన్నట్టా..? లేనట్టా..?
-సమాచారంతోనే పోలీసులు దాడి
-అరెస్టు చేస్తున్నా.. ఉపయోగం సున్నా -ప్లేస్ మార్చి ఆటలు నిర్వహణ
-పేకాటరాయుళ్లకు అడ్డాగా పామాయిల్ తోటలు, మామిడి తోటలు



**గండేపల్లి,మేజర్‌న్యూస్ :** మెట్ట ప్రాంతంలో అసాంఘిక కార్య కలాపాలు పేకాట, కోడిపందాలు జోరుగా సాగుతున్నాయి. ఉన్నతా ధికారులు అసాంఘిక కార్యకలా పాలపై ఉక్కుపాదం మోపాలని కిందస్థాయి అధికారులకు చెబుతు న్నప్పటికీ ఉపయోగం ఉండడలేదు. నాయకుల అజమాయిషితో అధికారులు అలసత్వం వహిస్తున్నారా? లేక చేతివాటాలతో చూచి చూడనట్లు వదిలేస్తున్నారా? అన్న ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. జూదాల వల్ల కొన్ని కాపురాలు రోడ్డున పడుతున్నారని పలువురు ఆవేదన చెందుతున్నారు. స్థానిక అధికారులు పర్యవేక్షణ ఉన్నట్లా?లేనట్లాఅని పలువురు ప్రశ్నిస్తున్నారు.దానికి పోలీసు అధికా రులు పేకాటలు నిర్వహణపైదాడులుచేస్తుకేసులు కడుతున్న ఉపయోగం లేదని అరెస్టులు చేసిన ప్రయోజనం సన్నగా కనపడుతుందని పలురు ఆరోపిస్తున్నారు.మెట్ట ప్రాంతమైన జగ్గంపేట

- తరువాయి 2లో..

## ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం

# వేగవంతం చేయాలి

- ముఖ్యమంత్రిని కలిసిన ఎస్టీ కమీషన్ చైర్మన్



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం వేగవంతం చేయ డానికి చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్‌సోళ్ళ బొజ్జి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. అమరావతి రాష్ట్ర సచివాలయం లోముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడును రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జిరెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఏజెన్సీ ప్రాంతాలకు చెందిన ప్రజా సమస్యలను వివరించారు. చైర్మన్ ఇటీవల చేసిన పర్యటనల్లో గమనించిన పలుఅంశాలను ముఖ్యమంత్రికు తెలియజేశారు. ముఖ్యంగా సంక్షేమ హాస్టళ్లలో ఉన్న ఇబ్బందులు, సిబ్బంది కొరత సమస్యలు వివరించారు. గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో ఎస్టీ సెల్ ఏర్పాటు అవసరాన్ని గుర్తించాలని కోరారు. గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, విద్య, వైద్య రంగాలను బలోపేతం చేయాలని, ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గ్రామాలలో రోడ్ల నిర్మాణం వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు. పోలవరం నిర్వాసితుల సమస్యలు పెండింగ్ లేకుండా పరిష్కారం చేయాలని కోరారు. ఆయా అంశాలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు తీసుకునేలా హామీ ఇచ్చారని ఎస్టీ కమీషన్ చైర్మన్ బొజ్జిరెడ్డి పేర్కొన్నారు.

# అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలు 2026 ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం





మొదటిపేజి తరువాయి

ఉత్సవాలు కనుల పండుగగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మాఘమాసం సూర్యభగవానుడికి ప్రీతికరమైందనీ రథ సప్తమి రోజు నుంచి కళ్యాణోత్సవాలు మొదలు పెట్టడం ఆనవాయితీగా వస్తోందన్నారు. జనవరి 25న చంద్రప్రభ వాహన గ్రామోత్సవం, 26 హంస వాహనంపై గ్రామోత్సవం ధ్వజారోహణ 27 సింహవాహన గ్రామోత్సవం 28 శ్రీ స్వామివారి తిరు కళ్యాణోత్సవం 29 స్వామివారి రథోత్సవం 30 పొన్న వాహనంపై గ్రామోత్సవం ఫిబ్రవరి ఒకటవ తేదీ చక్రవారి సముద్ర స్నానం, ధ్వజారోహణ, రెండో తేదీ పుష్పక వాహనం, హంస వాహన,ం తెప్పోత్సవ కార్యక్రమాల అనంతరం ఉత్సవాలు ముగిస్తాయన్నారు.స్థానిక శాసనసభ్యులు దేవ వరప్రసాద్ ప్రసంగిస్తూ గత ఏడాది కన్నా 20 శాతం భక్తుల రద్దీ పెరిగేందుకు ఆస్కారం ఉందని తెలిపారు. అంతర్వేది ప్రాంతంలో ఇటీవల సంభవించిన మొంథా తుఫాన్ ప్రభావంతో 100 కిలోమీటర్లు వేగంతో ఈదురుగాళ్లు వేస్తాయని వాతావరణ శాఖ ప్రకటించిందని అటువంటిది కేవలం 70 మీటర్లు వేగంతో ఎలా వచ్చిందో ప్రతి ఒక్కరూ సింహావలోకనం చేసు కోవాలని దానికి స్వామివారి మహిమే కారణమని శాసనసభ్యులు తెలిపారు. దానికి దీటుగా ఈ ఏడాది ఉత్సవాలు నిర్వహించి స్వామివారి మహిమను విశ్వవ్యాప్తం చేయాలని సూచించారు.

స్వామివారికి 9 బుధవారాలు 9 ప్రదక్షిణలు చేసుకున్న తర్వాత హెూమం నిర్వహిస్తే దానివల్ల మహత్తరమైన ఫలితాన్ని పొందవచ్చునని చరిత్ర సూచిస్తుందన్నారు. ఏడాది ఉత్సవాలకు గరిష్టంగా 10 లక్షలు మంది భక్తులు తరలివచ్చే ఆస్కారం ఉంద ని దానికి తగ్గట్లు జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసి అంగరంగ వైభవంగా ఉత్సవాలను నిర్వహించుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు.భక్తులకు సౌకర్యాల మెరుగుదలతోపాటు, వాడపల్లిలో మాదిరిగానే స్థానికంగా కూడా స్వామివారి మహిమలను తెలియచెబుతూ కళ్యాణోత్సవాలు నిర్వహించాలని సూచించారు. అంతర్వేది కల్యాణోత్స వాలను రాష్ట్ర పండుగగా ప్రకటించాలని ఇందుకు సంబంధించి ప్రభుత్వానికి లేఖలు రాయడం జరిగిందని మంత్రి కూడా కోరడం జరుగుతుందన్నారు. గత 4 సంవత్సరాల క్రితం రథం కాలిపోయిన పరిస్థితి మూలంగా అపరిస్కృతంగా దేవస్థానం ఉందని దీనిని ఒక ప్రాసెస్ ప్రకారం నిమజ్జనం చేయవలసిన అవసరం ఉందన్నా రు. గతంలో కోనేరు తెప్పో త్సవం కొరకు ఉండేదని ఇటీవల కాలంలో ఆ కోనేటిని త్రాగునీటి అవస రాలకు వినియోగిస్తున్నా రని, మరల కోనేటిని పునరుద్ధరించి తెప్పోత్సవ నిర్వహణకు సిద్ధపరచాలని అందుకు సుమారుగా రూ.2 కోట్లు మేర అంచనా వ్యయం రూపొందించడం జరిగిందన్నారు. అదేవిధంగా స్థానికంగా ఉన్న ఐదు ఎకరాలలో బస్ టెర్మినల్ నిర్మిస్తే భక్తులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. కోనేటి పునరుద్ధరణ బస్ టెర్మినల్ నిర్మాణాలకు దాతలు ముందుకు వస్తే వారి పేరిట నిర్మాణాలు చేపడతామన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఆర్డీవో కే.మాధవి, ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ చైర్మన్ రాజా, కలిదిండి కుమార్ రామగోపాల రాజా బహుదూర్, డిప్యూటీ కమిషనర్ రమేష్, అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ, ఈవో ఎం.కే.టి.ఎన్.వి.ప్రసాద్, డీఎస్పీ తదితరులు పాల్గొన్నారు.

# ఏ.ఆర్ అదనపు ఎస్పీగా ముని రాజా బాధ్యతల స్వీకారం

**ఏలూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు,జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీగా జి.ముని రాజా గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పదవీ బాధ్యతలను స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జి.ముని రాజా తన ప్రస్థానాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన ఏఆర్ వ్యవస్థలో ముందుగా ఆర్ఎస్ఐ గా 1992 లో ఎంపిక కాబడినట్లు, గ్రే హ్యాండ్స్ కర్నూలు, 2000 సంవత్సరములు రిజర్వ్ ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి పొందినట్లు కడప, అనంతపురం, టిటిడి విజిలెన్స్ అనంతపురం,2010లో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతిని పొంది తిరుపతి ఏఆర్, అనంతపురం, ఎస్.టి.ఎఫ్,కళ్యాణ్ డ్యాం పిటిసి నందు పనిచేసినట్లు,అదనపు ఎస్పీ ఏఆర్ గా పదోన్నతిని పొంది జిల్లాలో పదవీ బాధ్యతలు స్వీకరించినట్లు వారి స్వస్థలం చిత్తూరు జిల్లా అని విద్యా అర్హత ఎంఏ అని, ఆర్ఎస్ఐగా పోలీస్ వ్యవస్థ లో చేరి అంచెలంచెలుగా పదోన్నతి పొందుతూ ఉన్నత స్థానానికి చేరుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆలోచనలకు అనుగుణంగా ఆర్మ్‌డ్‌రిజర్వ్ విభాగం (ఏఆర్)పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తానని హామీ ఇచ్చారు. సిబ్బంది సమస్యలను ఎప్పటి కప్పుడు ఎస్పీ దృష్టి కి తెలియచేసి సమస్యలను పరిష్కరించి,సిబ్బంది పని తీరును మరింత మెరుగు పరిచేందుకు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావుని ముని రాజా మర్యాద పూర్వకంగా కలిశారు. ముని రాజాకి ఏఆర్ డీఎస్పీ చంద్ర శేఖర్,ఆర్ఐ సతీష్,ఆర్.ఎస్.ఐలు నరేంద్ర,భాస్కర రావు,సత్య నారాయణ,వెంకటేశు, అమరేశ్వర రావు,ఏఆర్ఎస్ఐలు పుష్ప గుచ్చములు అందించారు.

# ఐవిఎఫ్ ఆధ్వర్యంలో మెగా హెూమియో మెడికల్ క్యాంపు






**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం రూరల్ మండలం కొత్తూరు గ్రామంలో ఐవిఎఫ్ రాష్ట్ర యువజన సంఘ సహాయ కార్యదర్శి రాంపండు ఆధ్వర్యంలో మెగా హెూమియోపతి మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఆకుల శ్రీరాములు హెూమియో మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి సంబంధించిన మందులను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమాన్ని ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోన శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు ఐ.వి.ఎఫ్ ఆధ్వర్యంలో ఆరోగ్యం పట్ల చేస్తున్న సేవా కార్యక్రమాలను కోన శ్రీనివాస్ అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వాసవి పెయింట్ అధినేత పెనుగొండ శ్రీనివాస్, పేరూరి కాశయ్య, చలంచర్ల హరిప్రసాద్, గుప్తా, బోగవిల్లి రమేష్, పలువురు ఐవిఎఫ్ నాయకులు పాల్గొన్నారు. కొత్తూరు గ్రామ అధ్యక్షులు కొడవల్లి హనుమంతరావు వారి బృందం ఎంతగానో సహకరించారని నిర్వాహకులు తెలియజేశారు. హెూమియోపతి ఆసుపత్రి ప్రొఫెసర్ సాయిరాం మాట్లాడుతూ యాజమాన్యంతో మాట్లాడి ప్రతి 15 రోజులకు కొత్తూరు గ్రామంలో నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రోగులకు చక్కర వ్యాధి, రక్త ప్రసరణ కు సంబంధించిన పరీక్షలు నిర్వహించి రోగులందరికీ గ్లూకోజ్, ఓఆర్ఎస్, పళ్ళు అందజేశారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైద్య పరీక్షలకు వచ్చే ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

## ఏపీలో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తాం

మొదటిపేజి తరువాయి

చూస్తే సినిమా లవర్స్ అద్భుతమైన అనుభూతికి లోనవ్వడం ఖాయమన్నారు. సారథి సినిమాస్ స్క్రీన్స్‌లో సాధారణ సినిమా చూసినా కూడా అద్భుత అనుభూతి కలుగుతుందన్నారు. ఎన్నో అవాంతరాలు ఎదుర్కొని మొత్తానికి ప్రారంభానికి నోచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు మరింత మెరుగైన వినోదాన్ని అందించేందుకు ఇలాంటి ప్రాజెక్టులు మరింతగా ముందుకు రావాలని ఆశిస్తున్నాను. సాంస్కృతిక వైభవం, ఘనమైన చరిత్ర కలిగి తెలుగు భాషకు తొలి నుడికారం దిద్దిన ఆదికవి నన్నయ్య పుట్టిన నేల రాజమహేంద్రవరం నగరంలో అత్యాధునిక టెక్నాలజీతో కూడిన మల్టీప్లెక్స్ ఏర్పాటు కావడం శుభ పరిణామన్నారు. గోదావరి, కోనసీమ అందాలను, ప్రకృతి సౌందర్యాలను అద్భుతంగా వెండి తెరకెక్కించిన దర్శకులు ఆదుర్తి సుబ్బారావు, విశ్వనాథ్ తదితరులు ఎందరో ఉన్నారన్నారు. ఈ సందర్భంగా ఇటీవల ముంబయిలో సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ లో పాల్గొన్న అంశాన్ని ప్రస్తావించిన మంత్రి దుర్గేష్ ఏఐ ఆధారిత టెక్నాలజీతో సినిమా రంగం కొత్త పుంతలు తొక్కనుందని అన్నారు. ఈ సందర్భంగా సినిమా రంగానికి సంబంధించి ఆంధ్రాలో మొట్టమొదటి స్టూడియోగా దుర్గయ్య ప్రారంభించిన ధవళేశ్వరంలోని దుర్గా మూవీ టౌన్ స్టూడియో పేరుగాంచినదని గుర్తుచేశారు.

## మావోయిజం వద్దు - అభివృద్దే ముద్దు

మొదటిపేజి తరువాయి

సమాచార ప్రతినిధులుగా గిరిజనులను మట్టు పెడుతున్నారంటూ ఇది అన్యాయమని నినాదాలు చేశారు. వారి ఉనికిని చాటుకోవటానికి దారి వెంట వస్తువెళుతున్న వాహనాలను దగ్ధం చేయటం, రోడ్డు నిర్మాణానికి వచ్చిన యంత్రాలను తగలబెట్టడం మంచిది కాదని మారు మూల గ్రామాలకు దీని ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేరడం లేదని నినాదాలు చేశారు. మావోయిస్టుల సిద్ధాంతాలకు, ప్రభావాలకు లొంగకుండా ప్రజా సంక్షేమానికి పాటుపడాలని మావోయిస్ట్ పీపుల్స్ లిబరేషన్ గేరిల్లా ఆర్మీ వారోత్సవాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈకార్యక్రమంలో మారుమూల గ్రామ గిరిజన యువతతో పాటు, స్థానిక యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్రాంతి సందడి మొదలైందా..?

మొదటిపేజి తరువాయి

నియోజకవర్గం పరిధిలో గండేపల్లి జగ్గంపేట కిర్లంపూడి మండలాల్లో పేకాటలు నిర్వహిస్తున్నారని జోరుగా సాగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా పేకాట స్థావరాలు అడ్డాగా పామాయిల్, మామిడి తోటల మధ్య ఆడుతున్నట్లుగా పోలీసులు దాడుల్లో గుర్తిస్తున్నారని పలువురి నోట వినబడుతోంది. రెండు రోజుల క్రితం జగ్గంపేట మండలం మండలం జె, కొత్తూరులో పట్టపగలు మామిడి తోటలో పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడి చేయడం, అలాగే గండేపల్లి మండలం సూరంపాలెం శివారు పామాయిల్ తోటలో పేకాట స్థావరంపై గండేపల్లి పోలీసులు దాడులు చేయడం గమనార్హం.గురువారం జగ్గంపేట మండలం గొల్లలగుంటలో పేకాట స్థావరంపై దాడి నలుగురు పేకాట రాయల్ అరెస్ట్ , పదివేల50 సొమ్ము స్వాధీనం సంక్రాంతి సమయంలో వచ్చే సందడి ముందుగానే మొదలవడంతో మెట్ట ప్రాంతమంతా సంక్రాంతి వాతావరణం నెలకొందని పరువులు నోట వినబడుతుంది సంక్రాంతి సందడి అప్పుడే మొదలైందా? అన్నట్లు కనపడుతుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు అసాంఘిక కార్యకలాపాల నిర్వహణలపై ఉక్కు పాదం మోపి ప్రశాంతమైన వాతావరణం తీసుకురావాలని కోరుతున్నారు.

## ఎన్.ఆర్.ఐ. నూతన యూనివర్సిటి భవనానికి అంతర్జాతీయ గుర్తింపు

**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైనా అగిరిపల్లి సమీపంలో ఉన్న ఎన్.ఆర్.ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నూతనంగా నిర్మించిన యూనివర్సిటి బిల్డింగుకు అంతర్జా తీయ గుర్తింపు, అర్కిటెక్చర్ అండ్ డిజైన్ విభాగం సమావేశంలో గురువారం ఎన్.ఆర్.ఐ. గ్రూప్ ఆఫ్ కాలేజీస్ 'చైర్మన్ డా'ఆర్. వెంకట్రావు తెలిపారు.ఈ సందర్భంగా చైర్మ న్ మాట్లాడుతూ మలేషియాలో ఒక స్టార్ హెూటల్లో బుధవారం నిర్వహించిన ఎ.ఐ.గ్లోబల్ ఆర్కిటక్చర్ అండ్ బిల్డర్స్ అవార్డ్స్ ,సదస్సు లో కళాశాల చైర్మన్ డా,ఆర్. వెంకట్రావు, సివిల్ ఇంజనీర్ సి.హెచ్, చంద్రశేఖర శ్రీనివాస్ అందుకున్నారు. విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడినటువంటి ఎ.ఐ.క్లాస్ రూమ్స్‌సెంట్రలైజ్డ్ ఎయిర్ కండిషన్తోతో, అధునాతన వసతులతో ఈ భవన సముదా యాన్ని కార్పొరేట్ సంస్థల భవన సముదాయలకు ధీటుగా ఈ యూనివర్సిటి బిల్డింగును నిర్మిచినట్లు కళాశాల సి.ఇ.ఓ.ఎమ్.తేజ్ సాయి తెలిపారు.

# బేబీల భవితకు ధృతి అధిక ప్రాధాన్యత

- డా.శుభ శేఖర్ రెడ్డి
- బ్లూ రైన్ హాస్పిటల్ వేదికగా అనేక వైద్య కార్యక్రమాలు
- మహిళా క్రికెట్ వరల్డ్ విజయంపై వినూత్న ప్రచారం



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ధృతి ట్రస్ట్ అండ్ బ్లూ రైన్ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలోబాలికా భ్రూణహత్య వ్యతిరేక ఉద్యమంలో భాగంగా ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినట్టు బ్లూ రైన్ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎం.శుభ శేఖర్ రెడ్డి తెలిపారు.ఇందులో భాగంగా నగరంలో సుమారు 50కి పైగా ప్రత్యేక ప్రచార సందేశంతో కూడిన హెూర్డింగ్‌లను ఏర్పాటు చేయనున్న బ్యానర్‌లను గురువారం ఉదయం బ్లూ రైన్ హాస్పిటల్‌లో డా.శుభశేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు భారతదేశం అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అందుకు అనేక సందర్భాలను డాక్టర్ శుభ శేఖర్ రెడ్డి వివరించారు. నదుల పేర్లతోపాటు భారతమాతగా కూడా మనం కొలుస్తున్నామని గుర్తు చేశారు. మహిళలు లేకపోతే అభివృద్ధి లేదన్న విషయం అనే రంగాలలోనూ మనకు స్పష్టం అవుతుందని, అయితే కొన్ని కారణాల దృష్ట్యా శిశుజననాల పట్ల మూఢనమ్మకాలతో పాటు ఆందోళన కూడా వ్యక్తం చేయడం దురదృష్టకరమన్నారు.ఇటీవలి మహిళా క్రికెట్ వరల్డ్ కప్ విజయం నేపథ్యంలో, ధృతి ట్రస్ట్ నిర్వహించిన ప్రచార కార్యక్రమాలకు విపరీత స్పందన వచ్చిందని అన్నారు. ప్రత్యేక సందేశం ద్వారా నగర ప్రజలకు స్పష్టమైన నినాదాలు రూపంలో ప్రత్యేక బ్యానర్లను ఏర్పాటు చేశామని వివరించారు.అందులో కొన్ని నినాదాలను డాక్టర్ శుభ శేఖర్ రెడ్డి వివరించారు "ఒక అమ్మాయి పుట్టడానికి అనుమతించబడినందుకే భారత భవిష్యత్తు నిలబెట్టబడింది".న్యూబోర్న్ అత్యవసర సహాయం, పీరినేటల్ అవగాహన, కౌన్సెలింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టామని వివరించారు. అమ్మ ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యం అన్న భావనతో బ్లూ రైన్ హాస్పిటల్స్ అంకిత భావంతో పనిచేస్తుందని అన్నారు. ఇదే అంశంతో తల్లులను శక్తివంతం చేసే ప్రయత్నంలో భాగంగా ధృతి ట్రస్ట్ అండ్ బ్లూ రైన్ హాస్పిటల్స్ కలిసి నిర్వహిస్తున్న పీరినేటల్ ఆన్‌లైన్ తరగతులు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా గర్భిణీలు, కుటుంబాలకు ఎంతో మేలు చేస్తున్నాయని డాక్టర్ శుభశేఖర్‌రెడ్డి అన్నారు. భ్రూణ హత్యల నివారణకు ధృతి ట్రస్ట్ ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని, నేడు అన్ని రంగాలలోనూ మహిళలు ముందంజలో ఉన్నారంటే ఆడపిల్లల శిశు జననాల పట్ల ఎటువంటి ఇబ్బందులు లేకుండా పేరెంట్స్ మరియు బంధువులు ప్రోత్సహించాలని, ఆనాడే మహిళలకు నిజమైన స్వేచ్ఛ ఉంటుందన్నారు. న్యూ బోర్న్ బేబీల రక్షణకు ధృతి ట్రస్ట్ అధిక ప్రాధాన్యత కల్పిస్తోందని గుర్తు చేశారు. కార్యక్రమంలో డా.శ్రావణి, దుర్గా ప్రసాద్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లెలను పరిశుభ్రంగా ఉంచాలి - డిపిఓ రవికుమార్



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పల్లెలను పరిశుభ్రంగా ఉంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కాకినాడ జిల్లా పంచాయతీ అధికారి డిపిఓ వి.రవికుమార్ సూచించారు. గురువారం పెద్దాపురం మండలం, ఆర్.బి.పట్నం గ్రామంలో శానిటేషన్ పనులను డిపిఓ వి.రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆయన పర్యటిస్తూ డ్రైన్లలో ఎప్పటికప్పుడు పూడిక తీయించి, దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని, ఇంటింటికి వెళ్ళి తడి చెత్త పొడి చెత్త వేర్వేరుగా సేకరణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎస్‌డబ్ల్యూపి కేంద్రాలకు తడిచెత్త, పొడిచెత్త తరలించాలన్నారు. గ్రామం పరిశుభ్రంగా ఉండాలని, చెత్త, చెదారం వీధులలో వేయకుండా పంచాయతి కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్‌డబ్ల్యూపి కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం పంచాయతీలో హౌస్ టాక్స్ వసూళ్ళు, ఐవిఆర్‌ఎస్ కాల్స్, సర్వేలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట డిప్యూటి ఎంపిడిఓ జి.శేఖరరెడ్డి, పంచాయతీ సెక్రటరీ ఫణికుమార్, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# దత్త జయంతి సందర్భంగా హనుమాన చాలీసా పారాయణ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా కాకినాడ స్థానిక ఎన్‌ఎఫ్‌సిఎల్ రోడ్ నందు వినాయక కేఫ్ హెూటల్ నందు ఘనంగా సత్కళావాహిని బృందం వారిచే హనుమాన చాలీసా సంగీత పారాయణ భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.దత్తజయంతి సందర్భంగా వినాయక మాధవరావు సమక్షంలో వారాహి వినాయక కేఫ్ హెూటల్ నందు సత్కళావాహిని వ్యవస్థపాకులు ఇ.వి. కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామివారికి అత్యంత వైభవంగా కనులు పండుగగా హనుమాన చాలీసా సంగీత పారాయణ జరిగింది.ఈ కార్యక్రమంలో సత్కళావాహిని సభ్యులు అందరూ పాల్గొన్నారు. ఇ.వి. కృష్ణమాచార్యులు మాట్లాడుతూ దత్త జయంతి సందర్భంగా వినాయక కేఫ్ హెూటల్ నందు గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు సత్కళావాహిని సభ్యులు చే భక్తి శ్రద్ధలతో హనుమాన చాలీసా సంగీత పారాయణ చేయడం జరిగిందని పేర్కొన్నారు. వారాహి వినాయక కేఫ్ హెూటల్ నందు సుంకర శ్రీ రామ చంద్ర మూర్తి (బాబి), పార్వతిదేవి దంపతులచే హనుమాన్ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు. స్వామివారిని దర్శించిన అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించినారు. వారాహి వినాయక కేఫ్ హెూటల్ నందు పెంకె శ్రీనివాసరావు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిఆర్‌ఎంటిలకు వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలి



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సిఆర్‌ఎంటి లకు వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలి సామర్లకోట తాసిల్దార్ డిప్యూటీ తాసిల్దార్ పద్మజకి సామర్లకోట మండల విద్యాశాఖ అధికారులు వై శివరామకృష్ణయ్య పీ.పుల్లయ్య తదితరులకు గురువారం సాయంత్రం వినతిపత్రం అందించారు.ఏపీ సిఆర్పి వెల్ఫేర్ అసోసియేషన్ ఎదుర్కొంటున్న అనేక సమస్యలు గురించి వివరించడం జరిగింది. దానిలో భాగంగా 14 సంవత్సరాలనుండి పని చేస్తున్న సిఆర్‌ఎమ్‌టిలకు ఉద్యోగ భద్రత కల్పించాలని. గడిచిన 5సంవత్సరాలనుండి పెరగని వేతనాలు పెంపుదల చేయాలని.ఏ క్లస్టర్ బిక్లస్టర్ అనే విధానం కాకుండా ఒకే క్లస్టర్‌గా లోకల్ ప్రాధాన్యతతో కొనసాగించాలి అని.(రాష్ట్ర వ్యాప్తంగా 1227 బి క్లస్టర్ గా ఉన్నారు) సిఆర్‌ఎమ్‌టిల టెట్, బి ఏడ్ అర్హతలుతో పని చేస్తున్నారు కావున డియస్ సి లో వెయిటేజీ ఇవ్వాలని ఇప్పటికే సిఆర్‌ఎమ్‌టిలు క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు కు ఎమ్‌ఈఓ 1,2కు జవాబుదారిగా ఉన్నారని ఎవరో ఒకరి క్రింద పని చేసేలా నిర్ధిష్టమైన జాబ్ చార్ట్ ఇప్పించాలని. సిఆర్‌ఎమ్‌టిల పదవి విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంపుదల చేయాలని. సిఆర్‌ఎమ్‌టిలకు ఎఫ్‌ఎల్‌ఎన్ సర్వే, ఆడిట్,ఓఎస్సి సర్వే,టీచ్ టూల్ సర్వే, ఇలా అనేక రకాల పనులు ఇప్పిస్తున్నందున రవాణా బత్యం గతంలో ఉండేది. ప్రస్తుతం దానిని కొనసాగించాలని సామర్లకోట డిప్యూటీ తాసిల్దార్ కే. పద్మజ వారికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ సిఆర్‌ఎం టీచర్స్ యునైటెడ్ ఫోరమ్ నాయకులు ఏవీర్రాజు, ఎం శ్రీనివాసరావు, కే ఉమామహేశ్వరరావు, తనూజ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక ప్రవచనకర్త ఎన్.అనంతలక్ష్మిని ఘనంగా సన్మానించిన ఆర్యవైశ్య కుటుంబం



**పెరవలి, మేజర్‌న్యూస్ :**ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త ఎన్.అనంత లక్ష్మిని పెరవలి ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. డిసెంబర్ రెండవ తేదీ పెరవలి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో హిందూ సమ్మేళనంలో పాల్గొనటానికి వచ్చిన ప్రవచనకర్త శ్రీమతి అనంతలక్ష్మి ని పెరవలి ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చక్కటి ప్రసంగాలతో యువతలో చైతన్యం తెస్తూ వారిని సన్మార్గంలో నడిపించడానికి కృషి చేస్తున్న ప్రవచనకర్త శ్రీమతి ఎన్ అనంతలక్ష్మి ని సన్మానించుకోవటం తమ పూర్వజన్మ సుకృతం అన్నారు.ఈ కార్యక్రమంలో పెరవలి ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి గుడివాడ బాలకృష్ణ, సభ్యులు గుడివాడ సోమేశ్వర ప్రసాద్, గుడివాడ మురళి, గుడివాడ నాగ సూర్యనారాయణ, శ్రీహరి, శేషయ్య, జిఎన్ వి ప్రసాద్, సత్యనారాయణ, చెన్నై శ్రీనివాస్, గుడివాడ వెంకటేశ్వరరావు తదితరులతోపాటు భారీ సంఖ్యలో ఆర్యవైశ్య మహిళలు పాల్గొని ప్రవచనకర్త శ్రీమతి ఎన్ అనంతలక్ష్మిని ఘనంగా సన్మానించుకున్నారు.

సూర్య
www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

## అత్యాధునిక విధానాలతో ధోబిఖనాలు నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం కృషి

**– 17.70 లక్షల రూపాయలతో**
**దోభీ ఖానా ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గోరంట్ల**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** అత్యాధునిక విధానాలతో దోబీ ఖానాలు నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. గురువారం ఉదయం 16వ డివిజన్ గౌతమీ దోబీ ఖానా నందు 17.70 లక్షల రూపాయలతో వాటర్ ట్యాంక్ స్టైర్ కేసు, బోరు మరియు ఇతర ఆధురీకరణ పనులకు చేసేందుకు ఎమ్మెల్యే గోరంట్ల శంకుస్థాపన చేశారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ రాజమండ్రిలో మొట్టమొదటి ధోబి ఖానా ఇదేనని అప్పట్లో తన హయాంలోని నిర్మించడం జరిగిందని, బట్టలు ఉతకడం కోసం వాడే కొన్ని రకాల కెమికల్స్ వల్ల పైప్ లైన్ పాడై వాటర్ ట్యాంకు ద్వారా నీరు సరిగా అందక ఇబ్బందులు పడుతున్నారని, వీటన్నిటిని ఆధునీకరణ పనులు చేసేందుకు నిధులు మంజూరయ్యాయని అన్నారు. పాత బోరు రిపేరు చేయించడంతో పాటు మరొక నూతన బోరు ఏర్పాటు చేయాలని, పైప్ లైన్ మొత్తాన్ని పూర్తిగా మార్చివేయాలని, తక్షణమే పిచ్చి మొక్కలు, తుప్పలు శుభ్రం చేసి జంగిల్ క్లియరెన్స్ చేయాలని అవసరమైతే మరికొన్ని నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానని తెలిపారు. స్థానిక మహిళలందరూ రజకులందరికీ ప్రత్యేక నివాస స్థలాలు ఏర్పాటు చేయాలని కోరగా, ఎమ్మెల్యే గోరంట్ల స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి రజకుల సమస్యలను తీసుకువెళ్లి ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ దాలిపర్తి వేమన, రజక సంఘం అధ్యక్షులు బొమ్మ దేవర శ్రీనివాస్, అంతర్వేది ప్రభాకర్ రావు, వుల్లూరి వెంకటేశ్వరరావు, నందమూరి శ్రీనివాస్, కోటి, ఏడాకుల వెంకటేశ్వరరావు, కుంచె హనుమంతరావు, చలమూరి సత్యనారాయణ, శీలం గోవిందు, పల్లి సాయి, సింగవరపు సత్యనారాయణ, అడపా వరప్రసాద్, కొమ్మన శ్రీనివాస్, సుబ్బాయమ్మ, వాసుపల్లి అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినికి ప్రథమ బహుమతి

**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ & పి.జి కళాశాల విద్యార్థిని ప్రతిభ కనపరిచిందని కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు.

ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్. నాయుడు మాట్లాడుతూ శ్రీ సత్యసాయి సేవా సమితి రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని సి.హెచ్.శ్రీసత్యలక్ష్మీ ద్వితీయ సంవత్సరం డేటా సైన్స్ విభాగం ప్రథమ బహుమతిని అందు కుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి బాబా శతజయంతిని పురస్కరించుకుని నిర్వహించిన "ప్రపంచాన్ని మార్చాలంటే మార్పు మనలోనే మొదలవ్వాలి" అనే అంశం మీద రాష్ట్రస్థాయిలోని వివిధ విద్యాసంస్థలలో వ్యాసరచన పోటీలను నిర్వహించారని ఆమె తెలిపారు. ఈ పోటీలలో తమ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థిని సి.హెచ్.శ్రీసత్యలక్ష్మీ ప్రథమ బహుమతి సాధించిందని ఆమె తెలిపారు. 2025 నవంబరు



23వ తేదిన సద్గురుసాయి సేవా మందిరంలో జరిగిన శతజయంతి ఉత్సవాల్లో బహుమతి ప్రధానం చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ పి.సురేఖ దేవి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రోశయ్య వర్ధంతి

**అడ్డతీగల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన అడ్డతీగలలో స్థానిక గాంధీ సెంటర్ వద్ద గురువారం మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దివంగత కొనిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దంగేటి సత్తిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు నివాళులర్పించారు అనంతరం సత్తిబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఎన్నో పదవులు అలంకరించి బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరు తెచ్చుకున్న రోశయ్య మరణం పార్టీకి తీరనిలోటని పేర్కొన్నారు. ఆర్థిక మంత్రిగా అనేక సంక్షేమ నిధులనుబడ్జెట్లో ప్రవేశపెట్టడమే కాకుండా వాటిని కచ్చితంగా అమలు చేసిన ఘనత రోశయ్యకే దక్కుతుందని పేర్కొన్నారు.

## వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

**– ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణ**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ నగరాన్ని పూర్తిస్థాయిలో పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. గురువారం ఆయన పారిశుధ్య సర్కిల్–2 పరిధిలోని 4వ డివిజన్‌లో వెంకటనగర్–డీ మార్ట్ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి పారిశుధ్య నిర్వహణపై అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. డ్రైనేజీల్లో చెత్త వేయడం వల్ల సమస్యలుతలెత్తుతున్నాయని ఇంచార్జ్ కమిషనర్ గుర్తించి, ప్రజలు సహకరించి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మొక్కలు పెరిగిన విషయాన్ని గమనించిన ఇంచార్జ్ కమిషనర్ వెంటనే వాటిని తొలగించాలంటూ అధికారులను ఆదేశించారు. అలాగే పక్కనే ఉన్న భవనం వాటర్ ట్యాంక్ నుంచి నీరు ఓవర్‌ఫ్లో కావడం వల్ల ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో నీరు పడుతున్నట్లు గుర్తించి, భవన యాజమానిని హెచ్చరించారు. తదుపరి డ్రైనేజీని మూసివేసి ఖాళీ స్థలాన్ని ఫిల్లింగ్ చేసిన ఘటనను గమనించిన కమిషనర్, సంబంధిత స్థల యాజమానికి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అనంతరం డైరీ ఫారం సెంటర్‌లోని అన్నక్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, ప్రజలతో మాట్లాడి నిర్వహణలో లోపాలపై వివరాలు తెలుసుకున్నారు. మధ్యాహ్నం సమయంలో టోకెన్ కౌంటర్ వద్ద ప్రజలకు అసౌకర్యం లేకుండా షెడ్ ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌పై కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ కాకినాడ నగరాన్ని స్వచ్ఛ కాకినాడగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని నగరవాసులకు విజ్ఞప్తి చేస్తున్నాం అని పేర్కొన్నారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డా.పృధ్వీ చరణ్, శానిటేషన్ సూపర్వైజర్ నాయుడు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు ఇంచార్జ్ కమిషనర్ అభినందనలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ గాంధీ నగర పార్కుని అభివృద్ధి చేసుకుంటున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులను ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ అభినందించారు. ఈ సందర్భంగా బాహ్య పర్యటనలో భాగంగా కాకినాడ గాంధీనగర్ పార్కును కమిషనర్ పరిశీలించగా వాకర్ అసోసియేషన్ సభ్యులు మరియు టిడిపి 41వ వార్డు కో ఇంచార్జ్ విద్యాసాగర్, అసోసియేషన్ సభ్యులు పైడా శంకర్రావు సంయుక్తంగా 15 వేల రూపాయలు పార్కుని అభివృద్ధి పరిచేందుకు విరాళాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా కమిషనర్ వారిని అభినందిస్తూ వారి సేవలను కొనియాడారు. మరింతమంది దాతలు ఇంకా ఎవరైనా ఉంటే ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పార్కులను మరింత సుందరంగా తీర్చిదిద్దుకోవాలంటే అటు ప్రభుత్వంతో పాటు ఇటు వాకర్ అసోసియేషన్ సభ్యుల, దాతల సహకారం ఉంటే మరింత అభివృద్ధి చేసుకోవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి 41వ వార్డు ఇంచార్జ్ జొన్నాడ వెంకటరమణ, జనసేన 38 వార్డు ఇంచార్జ్ సభ్య దీప్తి, 39 వార్డ్ సెక్రటరీ బండి సుజాత, 44 వైస్ ప్రెసిడెంట్ మట్టపర్తి మోహన కుమారి, పార్క్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పిల్లి శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ కే శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ ప్రతాప్ వెంకటేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రవీణ్, కవికుండల భీమశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్ఎంటిల జీతాలు పెంచాలి



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్:** చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న సిఆర్ఎంటిల జీతాలు పెంపకం చేయాలని కోరుతూ గురువారం ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14సంవత్సరాలుగా అహర్నిశలు విద్యాభివృద్ధికి పాటుపడుతుండగా ప్రభుత్వం కనికరం చేపట్లేదంటూ ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం కలగజేసుకొని జీతాలు పెంచడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని వారి డిమాండ్ చేశారు. దీనిపై ఎంపీడీవో వెంకటరమణ, ఎంఈఓ పి.వి. ప్రసాద్ రావు తదితరులకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఎంటిలు ఏ.రాజేంద్ర కుమార్, కె.ఆత్మారావు, సుధాకర్, జాన్ బాబులు ఉన్నారు.

## శ్రీ వనదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యంగిర హూమం



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం క్షేత్ర పాలకురాలైన శ్రీ వనదుర్గ అమ్మవారి ఆలయంలో గురువారం ప్రత్యంగిర హోమం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వైదిక కమిటీ సభ్యులు పురోహితులు అర్చకుల ఆధ్వర్యంలో జరిపించే ప్రత్యంగిరా హోమం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు సుదీర్ఘంగా రెండు గంటలపాటు నిర్వహించారు. పూజలో అన్ని రకాల పండ్లు, పూజా ద్రవ్యాలు కలిపి మూటగట్ట పూర్ణాహుతితో అగ్ని దేవునికి సమర్పించి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు, భక్తులకు తీర్థ, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# మంత్రి 'నిమ్మల'కు కృతజ్ఞతలు తెలిపిన టీడీపీ నాయకులు





రంపచోడవరం, మేజర్ న్యూస్ : గోదావరి తీరంలో గండి పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి, రక్షణ చర్యలకు నిధులు మంజూరు చేయడంలో సహకరించిన రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును మర్యాదపూర్వకంగా కలిసి దేవీపట్నం మండల టిడిపి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురవుతున్న దేవీపట్నం మండలం పి.గొందూరు గ్రామంలో మాతృశ్రీ గండి పోచమ్మ అమ్మవారి దేవాలయంను ప్రాజెక్ట్ ముంపు బారి నుండి రక్షించి అభివృద్ధి చేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కేబినెట్ తీర్మానం చేసి ప్రభుత్వం జి.వో. జారీ చేసిన నేపథ్యంలో రాష్ట్ర జలవనరులు శాఖామంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడును పోలవరం ప్రాజెక్టు ప్రాంతంలో మండల తెలుగుదేశం నాయకులు కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

గిరిజనుల మనోభావాలు, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు, మత విశ్వాసాలు, సంస్కృతిని గౌరవించి గిరిజనుల ఆరాధ్య దేవత స్వయంభూ శ్రీ గండి పోచమ్మ అమ్మవారి దేవాలయంను పోలవరం ప్రాజెక్ట్ ముంపు బారి నుండి కాపాడి అభివృద్ధి చేయుటకు జి.ఓ. జారీ చేయడం రాష్ట్ర చరిత్రలోనే కాకుండా యావత్ భారతదేశంలోనే ఒక రోల్ మోడల్‌గా నిలిచిపోనుందన్నారు. ఇంత ప్రతిష్టాత్మక చర్యలు తీసుకున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్‌కు, జలవనరులు శాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుకు, దేవాదాయ ధర్మదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి, పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కందుల దుర్గేష్‌కు, ఇతర మంత్రివర్గ సభ్యులకు, రంపచోడవరం ఎఎల్ఏ, ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు మిరియాల శిరీష దేవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పోలవరం ప్రాజెక్టు ఇంజనీర్ ఇన్ చీఫ్ అండ్ చీఫ్ ఇంజనీర్ నరసింహమూర్తికి ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే దేవాదాయ ధర్మాదాయ శాఖ, జలవనరులు శాఖ, పోలవరం ప్రాజెక్ట్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గండి పోచమ్మ అమ్మవారి దేవాలయం గ్రేడ్ 1 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గండి వెంకట లక్ష్మీకుమార్, దేవీపట్నం టీడీపీ మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు, ఇందుకూరుపేట సొసైటీ అధ్యక్షులు మాగాపు బాబురావు, మాజీ మండల అధ్యక్షులు ముంద్రు మధుసూదనరావు, కేశవరపు చంద్ర కుమార్ (పండు), నియోజవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు సోదే వెంకన్న దొర, ఉపాధ్యక్షులు, మండల తెలుగు యువత అధ్యక్షులు జొన్నల శ్రీనివాస్, యూనిట్ ఇంచార్జ్ అడబాల వీరభద్రరావు, సింగరాజు, మేడే బాపన దొర, కొమరం రామకృష్ణ, వీరబాబు, కుటుంబ రెడ్డి, కలుం శ్రీనివాస్ దొర మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కు సత్కారం.. రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ శిరీష దేవిను ఈ సందర్భంగా దేవీపట్నం కూటమి నాయకులు సన్మానించారు.

ఈ సందర్భంగా రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ ద్వారా అత్యంత పురాతన గండి పోచమ్మ ఆలయానికి ఇబ్బంది లేకుండా చేయాలని స్థానికులు విన్నవించినట్లు తెలిపారు. దీనితో స్పందించిన ఆమె సాంకేతిక పరిజ్ఞానం ప్రకారం దేవాలయానికి ఎలాంటి నష్టం కలగకుండా దానిని అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి, జలవనరులశాఖ మంత్రి రామానాయుడు దృష్టిలో పెట్టినట్లు తెలిపారు. దీనితో స్పందించిన ప్రభుత్వ యంత్రాంగం పోలవరం ఇరిగేషన్ పథకం ద్వారా నీటి వనరుల శాఖ ద్వారా ఆలయ నిర్మాణం కొరకు రూ.207.50 కోట్లు నిధులు మంజూరుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందన్నారు. దీంతో స్థానిక మండలం పార్టీ అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇవో లక్ష్మీనారాయణ, తెదేపా యువజన నాయకులు జొన్నల శ్రీనివాస కుమార్, సీనియర్ నాయకులు మాగాపు బాబురావు, మండల పార్టీ కార్యదర్శి కీర్తి గంగరాజు, తెలుగు యువత ఉప అధ్యక్షులు కామిశెట్టి శ్రీను, మధు, తెలుగు రైతు కార్యదర్శి గనిశెట్టి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సత్వర సేవలు అందించాలి





**- డిప్యూటీ సిఎం కొణిదెల పవన్ కళ్యాణ్**

**- డిడిఓ కార్యాలయం వర్చువల్‌గా ప్రారంభం**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని పంచాయతీల పరిధిలో ప్రజలకు వివిధ రకాలసేవలు సత్వరమే అందించే విధంగా డివిజన్‌స్థాయిలో డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి కార్యాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వర్చువల్ ప్రోగ్రాం ద్వారా తెలిపారు. రంపచోడవరంలో డివిజనల్ డెవలప్ మెంట్ కార్యాలయం వర్చువల్ ప్రోగ్రాం ద్వారా ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా నుండి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పంచాయితీ, రూరల్ అభివృద్ధి కార్యాలయాలు ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చే విధంగా రాష్ట్రంలో 77 డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి కార్యాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతీ పంచాయతీలో త్రాగునీరు, పారిశుధ్య కార్యక్రమాలు, డ్రైనేజీ తదితర కార్యక్రమాలు పర్యవేక్షించే విధంగా డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి కార్యాలయాలు దోహదపడతాయన్నారు. డివిజనల్ డెవలప్ మెంట్ కార్యాలయంలో డివిజనల్ పంచాయతీ అధికారి కార్యాలయం, ఉపాధి హామీ పథకం ఎపీడీ కార్యాలయం మొత్తం మూడు కార్యాలయాలు ఉంటాయని ఆయన తెలిపారు. పంచాయతీరాజ్ శాఖలో రాష్ట్ర మొత్తం మీద సుమారు పదివేల మందికి వివిధ కేడర్ల వారికి ప్రమోషన్స్ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఆయా గ్రామాలలో ఉపాధి పనులు ద్వారా గ్రామాలు అభివృద్ధి చేయుటకు ఈ కార్యాలయాలు ఎంతో ఉపయోగపడతాయని, అదేవిధంగా జాబ్ కార్డ్ ఉన్న ప్రతి వారికి ఉపాధి పనులు కల్పించడం జరుగుతుందన్నారు. డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి కె.కోటేశ్వరరావు నూతన కార్యాలయ భవనంలో వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని పట్టుకొని వేదమంత్రాలతో భవనం లోపలికి ప్రవేశించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో జనరల్ డి.ఎన్.వి.రమణ, డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కె.కోటేశ్వరరావు, సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలనా అధికారిణి యం.సావిత్రి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు ప్రసాద్, లక్ష్మణ్, కుమార్, సాల్మన్ రాజ్, కిషోర్, డిప్యూటీ ఎంపీడీవో వై.రాజు, ఉపాధి హామీ పథకం ఏపీవోలు, పంచాయతీ కార్యదర్శి కామరాజు, పంచాయతీ సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహెూన్నతమైన వ్యక్తి మాజీ సీఎం కొణిజేటి రోశయ్య



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు, మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి వేడుకలు జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు), జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి నాగబాబు ముఖ్యఅతిథిలుగా హాజరై కీర్తిశేషులు కొనిజేటిరోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొత్త కొండబాబు మాట్లాడుతూ ఆర్యవైశ్య కులంలో పుట్టి ఉమ్మడిఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఏకైక వ్యక్తి కీర్తిశేషులు రోశయ్య అని, ఆయన గవర్నర్ గా కూడా సేవలు అందించారని ఆయన ఏ పదవి చేపడితే ఆ పదవికి ఎంతో వన్నె తెచ్చారని, ఆర్థిక మంత్రిగా 16 సార్లు శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత ఆయనకి దక్కుతుందన్నారు. ఆరు దశాబ్దాలు ప్రజాసేవ అందించారని, మంచి వ్యక్తిత్వం గల మహెూన్నతమైన వ్యక్తి అని ఆయన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గవర్నర్ మానేపల్లి బంగార్రాజు, బోండా నూకబాబు, కొత్త శ్రీరామకృష్ణ (రాము), చిత్రపు బాబు, బొండా వీర సత్య,వి. నాగసత్య, బొండాడ జగన్, పాబోలు స్వామి, కంచర్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మన ప్రాంతం మన జనం మన బాధ్యత



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** మన ఊరు మన ప్రాంతం మన జనం మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా సామర్లకోట పట్టణానికి చెందిన విజన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ మహెూన్నత్ ఆధ్వర్యంలో చేపట్టడం అభినందనీయమని జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ పేర్కొన్నారు. గత సంవత్సరం డిసెంబర్ 4వ తేదీన ఉచిత వైద్య శిబిరాలు ప్రారభించి సామర్లకోట పట్టణంలో పలు ప్రాంతాల్లో బీపీ మరియు షుగర్ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ నేటికీ సంవత్సరం పూర్తి చేసుకోవడం జరిగిందనీ, నిర్విరామంగా ఈ ఉచిత వైద్య శిబిరాల ద్వారా నిరుపేదలకు వైద్యం అందించడం అభినందనీయమని అన్నారు. గురువారం ఉదయం సామర్లకోట బ్రౌన్ పేట్ సెంటర్లో అంబేద్కర్ పార్కులో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మానవ హక్కుల సంఘం నాయకులు పరిశీలించి ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మహెూన్నత్ మాట్లాడుతూ విజన్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సిబ్బంది ప్రతి మంగళ మరియు శుక్రవారం ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు సుమారు 76 సెంటర్లో,పట్టణంలోని 31 వార్డులలో 2318 మందికి మన ఊరు మన ప్రాంతం మన జనం మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా సేవలు అందించడం జరిగిందని, హాస్పిటల్ ద్వారా స్టాప్ యొక్క భద్రత సేవాభావం ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు తెలియజేయమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సామర్లకోట మరియు పెద్దాపురం మండల గ్రామ ప్రజలకు ఈ సేవలను అందించాలని ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా సహకరించిన ప్రతి ఒక్కరికి డాక్టర్ మహెూన్నత్ ధన్యవాదాలు తెలియజేశారు.

## రెవెన్యూ తరహాలో పర్యవేక్షణకు రాజమహేంద్రవరం,కొవ్వూరులో డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు ప్రారంభం



– కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** పరిపాలన వ్యవస్థలో అవలంబిస్తున్న సంస్కరణల నేపథ్యంలో పంచాయతీరాజ్ వ్యవస్థ కార్యకలాపాలను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను రాజమహేంద్రవరం మరియు కొవ్వూరు డివిజన్ పరిధుల్లో ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియజేశారు. గురువారం రాజానగరం మండలంలోని లాలాచెరు గ్రామంలో రాజమహేంద్రవరం డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని కలెక్టర్ కీర్తి చేకూరి, ప్రజా ప్రతినిధులు, అధికారులులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థలో ఆర్డీవో విధానం ఉన్నట్లుగా పంచాయతీ రాజ్ వ్యవస్థలో కూడా పర్యవేక్షణ బలోపేతానికి ఈ డివిజనల్ అభివృద్ధి అధికారి వ్యవస్థ ప్రవేశపెట్టినట్లు తెలిపారు.ఈ వ్యవస్థ అమలుతో డివిజనల్ గ్రామ పంచాయతీ అధికారి, ఉపాధి హామీ నరేగా అధికారులు, సచివాలయ సిబ్బంది ఒకేచోట పనిచేయడం ద్వారా పరిపాలనలో వేగం, జవాబుదారీ తనం పెరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు అభివృద్ధి పనుల నిమిత్తం మండల స్థాయిలో ఎంపిడివోను సంప్రదించాల్సి వచ్చేదని, ఇకపై డివిజన్ స్థాయిలోనే సేవలు అందుబాటులోకి వస్తాయని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 75 డివిజన్లలో ఈ కార్యాలయాలు ఒకేసారి ప్రారంభించినట్టు అన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సీ సోము వీర్రాజు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా జరిగే పనులను పర్యవేక్షించడానికి ఈ వ్యవస్థ ఎంతగానో దోహదపడు తుందని తెలిపారు. గ్రామ సచివాలయాల పనితీరును విశ్లేషించి లోపాల్ని తక్షణమే పరిష్కరించేలా ఈ కార్యాలయాలు సేతువులా పనిచేస్తాయని, ప్రజలకు త్వరితగతిన సేవలు అందుబాటులోకి రావడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అనపర్తి శాసన సభ్యులు నల్ల మిల్లి రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ చాలా కాలం తరువాత పంచాయతి రాజ్ పరిపాలనలో క్రమబద్ధీకరణ సాధ్యమవుతుందని, పోలీస్ వ్యవస్థలో డీఎస్పీ, రెవెన్యూ వ్యవస్థలో ఆర్డీవో ఉన్నట్లుగానే పర్యవేక్షణ కోసం ఇటువంటి వ్యవస్థ అమలులోకి రావడం అభినందనీయమన్నారు. ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సూచనలతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదంతో రాష్ట్రవ్యాప్తంగా వర్చువల్ విధానంలో ఈ కార్యాలయాలు ప్రారంభించ బడ్డాయని వివరించారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసినందుకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.వెంకట గిరి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తమ్మిరెడ్డి శ్రీనివాస బాబు, అసిస్టెంట్ ఇంజనీర్ వేచర్ల అవినాష్, కాంట్రాక్టర్ ఎన్. సురేష్ (దొరబాబు) పంచాయతీ కార్యదర్శి చదలవాడ మురళి లని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరీ, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి వి. శాంత మణి, డివిజనల్ అభివృద్ధి అధికారి పి. వీణాదేవి, డివిజనల్ గ్రామ పంచాయతీ అధికారి ఎమ్. నాగలత, ఎస్.ఇ. ఆర్‌డబ్ల్యూఎస్ బి.వి. రెడ్డి గిరి, డిఈ శ్రీనివాస్, ఏ ఈ అవినాష్, కార్యదర్శి మురళి, కాంట్రాక్టర్ సురేష్ , స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆ నాలుగు గ్రామాలను పంచాయతీగా ఏర్పాటు చేయాలి

– గ్రామసభ తీర్మానం





**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని బడదనాంపల్లి పంచాయతీకి చెందిన అమ్మిరేకుల, కిమ్మలగడ్డ, కొత్త విధి, ముర్లవారి విధి గ్రామా లను ఒక పంచాయతీగా ఏర్పాటు చేయాలని గురువారం గ్రామ సభ తీర్మానం జరిగింది. ఈ మేరకు గ్రామసర్పంచ్ గొల్లపూడి లక్ష్మీ దుర్గ అధ్యక్షతన ఏపీఐఐసి డైరెక్టర్ మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు ఆధ్వర్యంలో అమ్మిరేకుల గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. బడతనాంపల్లి పంచాయతీ కార్యాలయంకు ఏ పని నిమిత్తం వెళ్లాలన్న సుమారు 10 కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుందని వర్షం పడితే ప్రయాణం నరకయాతనవుతుందన్నారు. ఈ మేరకు తీర్మానం చేసి జిల్లా కలెక్టర్, పీఓ లకు పంపనున్నట్లు గ్రామ సర్పంచ్ లక్ష్మీదుర్గ తెలిపారు.ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, ఎంపీటీసీ చంద్రులోవ లక్ష్మి,ఎక్స్ ఎంపిటిసి దొడ్డం రెడ్డి చిన్న తల్లి, గిరిజన సంఘం నాయకులు సింగిరెడ్డి అచ్చారావు,గ్రామ పెద్దలు, నాలుగు గ్రామాల ప్రజలు వున్నారు.

## మెరుగైన సేవలు అందించేందుకు డీడీఓ కార్యాలయం ఏర్పాటు

– వర్చువల్‌గా ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** గ్రామ స్థాయిలో మెరుగైన సేవలు అందించేందుకు డీడీఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కొత్తపేట డివిజనల్ అభివృద్ధి అధికారి ఎస్.టి.వి రాజేశ్వరరావు అన్నారు. మండలంలోని వాడపాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గురువారం వర్చువల్ గా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి జనసేన ఇంఛార్జి బండారు శ్రీనివాస్,తెదేపా నాయకులు బండారు సంజీవ్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.డీడీఓ కార్యాలయాల ద్వారా సంక్షేమ, అభివృద్ధి సమన్వయం జరుగుతుందని,కార్యాలయాల ద్వారా డివిజన్ స్థాయిలో సంక్షేమ కార్యక్రమాలు సమీకృతం చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గూడపాటి రమాదేవి,ఎంపీపీ మార్గన గంగాధరావు,జిల్లా అధికారి ప్రతినిధి ముత్యాల బాబ్జి,జనసేన నాయకులు సలాది రామకృష్ణ, ఎంపిడివో నరేష్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రాతః స్మరణీయుడు ఘంటసాల..

– తెలుగు యూనివర్సిటీ విసి మునిరత్నం నాయుడు

**ధవళేశ్వరం,మేజర్‌న్యూస్ :** తన పాటలతో తెలుగువారి హృదయాలలో చెరగని ముద్రవేసిన ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రాతః స్మరణీయుడని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విసి ఆచార్య డి.మునిరత్నం నాయుడు అన్నారు. పద్మశ్రీ ఘంటసాల 103వ జయంతి సందర్భంగా రాకాసాంస్కృతిక సంస్థ రాజమహేంద్రవరం అలాగే గోదావరి కల్చరల్ అసోసియేషన్ ధవళేశ్వరం సంయుక్త ఆధ్వర్యంలో ధవళేశ్వరం జలవనరుల శాఖ సర్కిల్ కార్యాలయం ఎదురుగా గల పార్కులో పద్మశ్రీ ఘంటసాల విగ్రహం దగ్గర కార్యక్రమాన్ని గురువారం ఉదయం నిర్వహించారు. రాకా కార్యదర్శి జి.వి రమణ, గోదావరి కల్చరల్ అసోసియేషన్ కార్యాధ్యక్షుడు యర్రమోతు ధర్మరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఘంటసాల విగ్రహానికి ఆచార్య మునిరత్నం నాయుడు, ఆదాయపు పన్ను శాఖ విశ్రాంత ఛీఫ్ కమిషనర్ మేడిశెట్టి తిరుమల కుమార్, శ్రీ విజయశంకర ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాల ప్రిన్సిపల్ పసుమర్తి శ్రీనివాస శర్మ తదితరులు పుష్పాంజలి ఘటించారు.

ఈసందర్భంగా ఆచార్య మునిరత్నం నాయుడు మాట్లాడుతూ 10వేల పాటలు పాడిన ఘంటసాల తెలుగువారిని మైమరిపించడంతో పాటు భగవద్గీత గానం చేసి ప్రతి ఇంటా ప్రతినిత్యం ఆస్వాదించేలా చేసారని అన్నారు. తిరుమల కుమార్ మాట్లాడుతూ ఘంటసాల పాడిన దేశభక్తి,



స్ఫూర్తినిచ్చే గీతాలను ఎంపికచేసి విద్యార్థులకు పోటీలు నిర్వహించాలని, తద్వారా విద్యార్థుల్లో కళాత్మక దృష్టి, దేశభక్తి పెంపొందించాలని సూచించారు. జివి రమణ మాట్లాడుతూ విద్యార్థులలో దేశం పట్ల ప్రేమ కనబరిచేలా కార్యక్రమాలను రూపొందించే యోచన చేస్తామన్నారు. పసుమర్తి శ్రీనివాస శర్మ, మున్సిపల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మదర్షాఆలి, ఘంటసాలను కీర్తించారు. అతిథులను దుశ్శాలువాలతో సత్కరించి,జ్ఞాపికలు అందజేశారు.సూరపరెడ్డి తాతారావు, తిరుమల కృష్ణమోహన్, గాదిరాజు రామరాజు,మూడెడ్ల రమేష్, పుసులూరి శేషకుమార్, సతీష్, రాజేష్, తబలా బాబురావు, సాయిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## బోరు ప్రారంభించిన పోతుల మోహనరావు



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి గ్రామంలో యాదవుల పేటలో నీటి ఇబ్బంది ఉందని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ వారికి తెలియజేయగా, వెంటనే స్పందించిన నెహ్రూ అక్కడ మాసిన సత్యనారాయణ ఇంటి ఆవరణలో వారు స్థలం ఇవ్వగా అందులో బోరు కొట్టడం జరిగింది. ఈ బోరును గురువారం గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ మన నియోజవర్గం అపర భగీరథులు జ్యోతుల నెహ్రూ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంలో స్థలదాత మాసిన సత్యనారాయణ (సత్తిబాబు) వారికి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ, ఆళ్ల సత్తిబాబు, సుంకవిల్లీ రమేష్, పైల వెంకన్న, బోల్లిన వెంకట్రావు, బొల్లిన వేణు, బొల్లిన గోవిందు,సుంకవిల్లి హనుమాన్, యాక పరదేశి నాయుడు, పైల రమణ, మాచిన బాబురావు, పోతుల బుల్లిదొర, సానిపినీ తాతారావు, పేరారపు అబ్బులు, పెనుగాడి నాగరాజు, ఇనప కోళ్ల సంజీవయ్య, బుగతా నూకరాజు, కునుకు పెద్దిరాజు, పైపూరి సారంగ బాబు,ఓగ్గు గణపతి, కొమ్ముకూరి శ్రీను, ఏజెంట్ రమణ, ఆళ్ల వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ స్టార్స్ ట్రస్ట్ ద్వారా విద్యార్థినికి ఆర్థిక సహాయం



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఆర్థిక ఇబ్బందుల వల్ల విద్యార్థిని చదువు ఆటంకం కాకూడదనే సంకల్పంతో స్థానిక బొజ్జా వారి తోటలో వున్న లిటిల్ స్టార్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ కార్యాలయంలో... విద్యార్థినికి రూ. 20 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు కరుణ్ రాజు ( కామేశ్వరరావు)మాట్లాడతూ.. పిఠాపురం పట్టణం స్థానిక మోహన్ నగర్ కు చెందిన ఎం. కళ్యాణి అనే బిఎస్సి నర్సింగ్ చదువుతున్న విద్యార్థిని చదువుకునేందుకు ఆర్థికంగా ఇబ్బంది పడుతుందని తమ ట్రస్ట్ దృష్టికి వచ్చిందన్నారు. తమకు తెలిసిన ఎన్. రమ్య, చంటి, దంపతుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్ళడంతో వారు స్పందించి విద్యార్థిని చదువుకు ఇబ్బంది కలాగకూడదని తమ వంతుగా రూ. 15000/–రూ ఆర్థిక సాయాన్ని అందించటం జరిగిందని మరియు రూ.5000/–రూ.దాతలు అందించారని, మొత్తం రూ. 20000/– చెక్కును వారి చేతుల మీదుగా సదరు విద్యార్థినికి అందజేశామన్నారు.

తమ ట్రస్ట్ తరఫున ఇప్పటికే పలు అభివృద్ధి చేయూత కార్యక్రమాలు చేస్తున్నామని, భవిష్యత్తులో ట్రస్టు ద్వారా మరింత మందికి సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇటువంటి పేదవిద్యార్థులకు సహాయం చేయదలచిన వారు మా ట్రస్టుని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు గౌరవ అధ్యక్షురాలు టి.రాధ, ట్రస్టు సభ్యులు టి.కృపారాణి, ట్రస్టు డైరెక్టర్ టి.బ్యూలా గ్రేస్,సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# అరుపులు కేకలతో దద్దరిల్లిన మండల సమావేశం

- ఈవోపిఆర్డి నిర్లక్ష్య సమాధానంతో భగ్గుమన్న ఎంపీటీసీలు
- అధికారులు సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపటంతో కోర్టులకు ఎక్కుతున్న బాధితులు
- ధాన్యం దిగుమతిలకు రైస్ మిల్లుల వద్ద డబ్బులు వసూలు చేయడంపై పెరవలి ఎంపిటిసి ఆగ్రహం





**పెరవలి,మేజర్‌న్యూస్ :** అరుపులు కేకలతో పెరవలి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం దద్దరిల్లింది. డిసెంబర్ 4వ తేదీ గురువారం పెరవలి మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన పెరవలి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఆద్యంతం వాడిగా వేడిగా జరిగింది.గత కొంతకాలంగా నిర్లక్ష్యంగా పనిచేస్తూ సమస్యలను తుంచకుండా పెంచేలా పనిచేస్తున్న ఈవోపిఆర్డి సిహెచ్ వెంకటరమణ వైఖరిని ఎండగడుతూ సభ్యులు అడిగిన ప్రశ్నలకు నిర్లక్ష్య సమాధానం ఇవ్వడంతో ఎంపీటీసీలు బక్కుమన్నారు. ఒక దశలో యుఓపిఆర్ వైఖరికి నిరసనగా సభ నుండి వాకౌట్ చేయడానికి ప్రయత్నించారు.ఆదశలో ఎంపీపీ కార్చెర్ల సీతారాం ప్రసాద్ ఎంపీటీసీలను శాంతింప చేసి తిరిగిసమావేశంలో పాల్గొనేలా చేశారు.ఈసందర్భంగా ఖండవల్లి ఎంపిటిసిపల్లేటిరవి మాట్లాడుతూ వివిధ గ్రామాల్లో వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులు పరిష్కారంచడంలో నిర్లక్ష్యం చూపటంతో బాధితులు కోర్టులకు వెళ్తున్నారని తద్వారా బాధితులకు ఆర్థిక నష్టంతో పాటు పంచాయతీలకు కూడా ఆర్థిక నష్టం కలుగుతుందని అన్నారు. అధికారులు చుట్టూ తిరుగుతున్న బాధితులకు సంబంధించిన అనేక విషయాలను అధికారులు చొరవచూపే ఇరుపక్షాల్ని కూర్చోబెట్టి పరిష్కరించాలి అయితే ప్రస్తుతం అధికారులు ఎవరూ ఆ పని చేయకపోవడంతో బాధితులంతా కోర్టు మెట్లు ఎక్కవలసి వస్తుందని సభ దృష్టికి తీసుకువచ్చారు. బాధితులకు న్యాయం చేయలేని ఈ సర్వసభ్య సమావేశం ఎందుకని ప్రశ్నించారు.పెరవలి ఎంపిటిసి రాపాక ప్రమీల రాణి మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని రైస్ మిల్లులకు తీసుకుని వెళ్తుంటే ధాన్యం దిగుమతిలకు రైస్ మిల్లుల వద్ద డబ్బులు వసూలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసి సభ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తాసిల్దార్ కె నిరంజన్ తాను విచారణ చేసి ఈవిషయంలో రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. మల్లేశ్వరం ఎంపిటిసి కోటిపల్లి దేవికారాణి తమ గ్రామంలో మంచినీటి ట్యాంకు శుభ్రం చేయుటలేదని సభ దృష్టికి తీసుకువచ్చారు. కానూరుఅగ్రహారం గ్రామ ఎంపీటీసీ హరిదాసు సుబ్బారావు తమ గ్రామంలో కుళాయిల ద్వారా సరఫరా చేసే మంచినీరు జిగురుగా వస్తుందని శుభ్రంగా ఉండటం లేదని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఖండవల్లి ఎంపిటిసి పల్లేటి రవి మాట్లాడుతూ తమ గ్రామంలో ఎస్సీ ఏరియాలో ఉన్న మంచినీటి ట్యాంకు మీరు గేటు వాల్స్ లేక నీరు వృధా అయ్యి అవసరమైన చోట మంచినీరు అందటం లేదని సభ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయికుమార్ ఈ విషయాలపై పరిశీలించి తగుచర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మహిళా పోలీసులు జాబ్ చార్ట్ ఏమిటి,వారు ఎవరికి బాధ్యులు,వారి పనితీరు ఏమిటో తెలియటం లేదని స్వయంగా కె.నిరంజన్ పెరవలి పోలీస్ వారిని ప్రశ్నించడంతో సభ్యులంతా అవాక్కయ్యారు. 16వ నెంబర్ జాతీయ రహదారిపై నల్లాకులవారిపాలెం సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన రోడ్ కటింగ్ ప్రమాదాలకు నిలయంగా ఉందని ఎంపీపీ కార్చెర్ల సీతారాం ప్రసాద్ సభ దృష్టికి తీసుకుని వచ్చి అక్కడ హైమాస్క సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, బ్లెంకర్స్ ఏర్పాటు చేయాలని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ విషయంపై తగు విచారణ జరిపి తాసిల్దార్, ఎంపీడీవో, పెరవలి పోలీస్ వారు తగు నివేదిక ఇవ్వమని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కార్చెర్ల సీతారాం ప్రసాద్,తాసిల్దార్ కేనిరంజన్, ఎంపీడీవో కేయూఆర్ఎల్ పద్మజ, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిగా ఏలూరు - జంగారెడ్డిగూడెం రోడ్డు

**ఏలూరు/ఢిల్లీ,మేజర్‌న్యూస్ :** ఏలూరు – జంగారెడ్డిగూడెం రోడ్డును నాలుగులైన్ల జాతీయ రహదారిగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నానని కొద్ది రోజుల కిందట ఉంగుటూరు, గొల్లగూడెంలో జరిగిన సీఎం సభలో చెప్పిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆదిశగా ఢిల్లీలో తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. గురువారం కేంద్ర రోడ్లు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి ఈ రోడ్డును గ్రీన్‌ఫీల్డ్ హైవేగా లేదా నాలుగులైన్ల జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేయవలసిందిగా కోరుతూ విజ్ఞాపన పత్రం అందజేశారు. ఢిల్లీలో పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో పాల్గొంటున్న ఎంపీ. గురువారం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ను ఆయన కార్యాలయంలో కలిశారు. కేంద్ర మంత్రికి ఇచ్చిన లేఖలో ఏలూరు – జంగారెడ్డిగూడెం రోడ్డు ప్రాధాన్యతను వివరించారు. వ్యవసాయ ఉత్పత్తులు, ఆక్వా ఉత్పత్తులు, క్వారీ పదార్థాలు ,ఇతర వస్తువులను రవాణా చేయడానికి ప్రధాన మార్గంగా ఉన్నప్పటికీ, ప్రస్తుత రహదారి చాలా ఇరుకుగా ఉండి, ట్రాఫిక్ పరిమాణం మాత్రం చాలా ఎక్కువగా ఉండటం వల్ల వాహనదారులకు, సమీప గ్రామాల ప్రజలకు ఇబ్బందిగా ఉన్న ఈ రహదారిని విస్తరించవలసిన అవసరం ఉందని ఎంపీ తన లేఖలో పేర్కొన్నారు.

ఈ రహదారిని గ్రీన్‌ఫీల్డ్ హైవేగా లేదా నాలుగులైన్ల జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేసినట్లయితే ఈ ప్రాంతం మౌలిక సదుపాయాలు మెరుగుపరచడానికి, జిల్లాలోని ఇతర ప్రాంతాలతో కనెక్టివిటీని పెంచి,సామాజిక ఆర్థిక వృద్ధికి చాలా ఉపయోగ పడుతుందన్నారు. వీలైనంత త్వరగా సాధ్యాసాధ్యాల అధ్యయనం చేసి, సర్వే ,డీపీఆర్ తయారీని ప్రారంభించమని సంబంధిత అధికారులను ఆదేశించాల్సిందిగా ఎంపీ కేంద్ర మంత్రిని కోరారు.

# పెరుగుతున్న జనాభాకనుగుణంగా మున్సిపల్ కార్మికులను పెంచాలి

- ఏపీ ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమయ్య డిమాండ్



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** పట్టణ జనాభా రోజు రోజుకి విపరీతంగా పెరిగిపోతున్న కారణంగా జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను కూడా పెంచాలని ఏపీ.ఎంఈఎఫ్.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.సోమయ్య డిమాండ్ చేశారు. గురువారం జంగారెడ్డిగూడెం విచ్చేసిన ఆయన పారిశుధ్య కార్మికులతో కలిసి మున్సిపల్ కమిషనర్ కె.వెంకట రమణను మర్యాద పూర్వకంగా కలిసి గ్రేడ్ -1 మున్సిపాలిటీ అయిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలపై కమీషనర్‌కు వినతి పత్రం సమర్పించారు. పెరుగుతున్న పట్టణ జనాభా ప్రకారం మున్సిపల్ కార్మికులను పెంచాలని, మున్సిపల్ కార్మికుల ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం జంగారెడ్డిగూడెంలో ఈఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటు చేయాలని, పారిశుధ్య విభాగంలో ఉపయోగిస్తున్న ట్రాక్టర్లు,రిక్షాలు,పుష్ కార్ట్‌లు వెంటనే రిపేర్లు చేయించాలని, జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీలో పనిచేస్తున్న అన్ని విభాగాల కార్మికులకు పిఎఫ్,ఈఎస్ఐలు సక్రమంగా జమ చేయాలని, నాలుగు ఎకౌంట్లలో ఉన్న పీఎఫ్ జమలను ఒకే అకౌంట్లోకి బదిలీ చేయాలని, సర్వీసులో ఉండగా చనిపోయిన,రిటైర్డ్ అయిన ఆప్కాస్ కార్మికుల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందచేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ ఏలూరు నాయకులు ఎల్.కృష్ణారావు, బి.వెంకటేశ్వరరావు, బండి రాజా, వి.కిషోర్,పట్టణ అధ్యక్షుడు రేలంగి నాగరాజు, ప్రధాన కార్యదర్శి కూనపాముల విఘ్నేశ్వరరావు,సభ్యులు కే.నాగేశ్వరరావు,బి. శ్రీనివాస్, కె.రాజు,కె.రాంబాబు,ద్.మంగమ్మ, పెంటయ్య, వి.ఏమిలేశ్వ రావు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో ఆర్వో యూనిట్లు పనిచేయకపోవడంపై ఆగ్రహం

- సర్వసభ్య సమావేశంలో సభ దృష్టికి తీసుకువచ్చిన పెరవలి ఎంపిటిసి రాపాక ప్రమీల రాణి
- బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సర్వసభ్య సమావేశంలో ప్రతిజ్ఞ



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండల వ్యాప్తంగా అంగన్వాడీ సెంటర్లలో విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు గాను ప్రభుత్వం వారు అందించిన రక్షిత మంచినీటి ఆర్వో యూనిట్లు పనిచేయడం లేదని వాటికి నీటి కనెక్షన్లు ఓవర్ హెడ్ ట్యాంకులు బిగించకపోవడం వల్ల అవి నిరుపయోగంగా మారాయని పెరవలి ఎంపిటిసి రాపాక ప్రమీలరాణి పెరవలి మండల సర్వసభ్య సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. డిసెంబర్ 4వ తేదీ గురువారం జరిగిన పెరవలి మండల సర్వసభ్య సమావేశంలో పెరవలి ఎంపిటిసి రాపాక ప్రమీలరాణి మాట్లాడుతూ అంగన్వాడీ పిల్లలకు రక్షిత మంచినీరు అందించాలని ప్రభుత్వ తాపత్రయం వృధాగా మారిందని ప్రభుత్వం అందించిన ఆర్వో యూనిట్లకే కనెక్షన్ ఇచ్చుకోలేని స్థితిలో ఉండటం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే తగు చర్యలు తీసుకుని పిల్లలకు రక్షిత మంచినీరు అందించాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎంపీపీ కార్చెర్ల సీతారాం ప్రసాద్ వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సిడిపిఓ ఆసారోహిణిని ఆదేశించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సర్వసభ్య సమావేశంలో సభ్యులు ప్రతిజ్ఞ చేశారు.

## 7న గిరిజన సంస్కృతుల పరిరక్షణ మహాసభ

**అడ్డతీగల, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ అడ్డతీగల మండలంలోని వేటమామిడి గ్రామం లో గల రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద ఈనెల 7వ తేదీ ఆదివారం గిరిజన సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ మహాసభ నిర్వహిస్తున్నట్లు గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ ఉత్తరాంధ్ర ప్రతినిధి తోట రామకృష్ణ తెలిపారు. అనాదిగా ఆదిమ గిరిజన జాతులు ఆచరించే సనాతన హిందూ సంస్కృతి ప్రకృతి పూజా పద్ధతులు ఆదిమ ఆచారాలు మారుమూల గ్రామాల్లో దేవాలయాల పరిరక్షణ వంటి అంశాలపై ప్రస్తుత గిరిజన యువతను చైతన్యపరిచే విధంగా ఈ మహాసభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా వెలగపూడి ప్రకాశరావు గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకలతో పాటు ఆంధ్రప్రదేశ్ ఎస్టి కమిషన్ చైర్మన్ చోళ బుజ్జి రెడ్డి రామసేన వ్యవస్థాపకులు కంబాల శ్రీనివాస్ హిందూ నేషనల్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు అల్లూరి జిల్లా వనవాసి కళ్యాణ ఆశ్రమం అధ్యక్షులు బొగ్గుల కాటంరెడ్డి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి ఆదిమ జాతులకు చెందిన గిరిజన నాయకులు మరియు యువకులంతా హాజరుకావాలని పిలుపునిచ్చారు

## కృత్రిమ కాళ్ళు అమర్చిన రోటరీ క్లబ్ ఆఫ్ నూజివీడు మ్యాంగో టౌన్

**నూజివీడు,మేజర్ న్యూస్:** రోటరీ క్లబ్ ఆఫ్ నూజివీడు మ్యాంగో టౌన్, నూజివీడు వారి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కృత్రిమ కాళ్ళ అమర్చేందుకు స్క్రీనింగ్ క్యాంపులో 36 మందికి కృత్రిమ కాళ్ళు అమర్చేందుకు ఎంపిక చేయడం జరిగిందని రోటరీ క్లబ్ అఫ్ నూజివీడు మ్యాంగో టౌన్ అధ్యక్షులు ఎస్. శశికాంత్ తెలిపారు. నూజివీడు పట్టణంలోని రోటరీ ఆడిటోరియంలో నిర్వహించిన స్క్రీనింగ్ క్యాంపు నకు 40 మంది హాజరయ్యారని, వీరిలో 36 మందికి కృత్రిమా కాళ్ళు అమర్చేందుకు ఎంపిక చేసి, వారికి సరిపడా కృత్రిమ కాళ్ళు సైజు కొలతలు తీసుకోవడం జరిగిందన్నారు. మిగిలిన నలుగురు ఇటీవలే ఆపరేషన్ చేయించుకున్నందున, మరికొంత కాలం ఆగవలసి ఉంటుందని వారికి తెలియజేయడం జరిగిందన్నారు.ఎంపిక చేసిన వారికి త్వరలో కృత్రిమ కాళ్ళు అమర్చేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు సజ్జా శశి కాంత్, కార్యదర్శి మండా శ్రీనివాస్,పిడి వెంకట రత్నం, బోయపాటి ముఖర్జీ,అనిల్,లక్షణ స్వామి,రాజగోపాల్, మలిశెట్టి శ్రీనివాస్, పొట్లూరి ప్రసాద్,సాయి భాస్కర్,వెంకటేశ్వర రావు, సబ్బినేని శ్రీనివాస్, నరేంద్ర,లావు మురళీ పాల్గొన్నారు.

# సముద్రంలోకి అత్యంత ప్రమాదకరమైన విష ద్రవాలను విడుదల చేస్తున్న ముఠాపై చర్యలు తీసుకోవాలి





- జిల్లా కలెక్టర్ ప్రత్యేక విచారణ కమిటీ వేయాలి
- పరిశ్రమలను పరిశీలించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పర్యవేక్షణ చేయాలి
- సిఐటియు డిమాండ్

**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ రూరల్ మండలం వాకలపూడి, సూర్యారావుపేట గ్రామాల మధ్యలో సముద్రంలోకి వెళ్లే కాలువలోకి అత్యంత ప్రమాదకరమైన విష ద్రవాలను లారీ ట్యాంకర్ల ద్వారా సముద్రంలోకి వదిలేస్తున్నారు. గత రెండు సంవత్సరాల నుండి బీచ్ రోడ్ లో రొయ్యల పరిశ్రమ మూతపడి ఉంది. ఈ పరిశ్రమ నుండి సెక్యూరిటీ ఆఫీస్ రికార్డుల ప్రకారం చూస్తే గత రెండు సంవత్సరాల నుండి రోజుకి మూడు నుండి ఐదు ట్యాంకర్లు విష ద్రవాలను సముద్రంలోకి వెళ్లే కాలువలో వదిలేస్తున్నారు. గత కొంతకాలంగా మత్స్యకారులు స్థానిక ప్రజలు బీచ్ రోడ్ అని వెళ్లే కార్మికులు ఆ ప్రదేశానికి వచ్చేసరికి గాలి పీల్చుకోలేనంత దారుణంగా వాసన రావడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. సూర్యారావుపేట మత్స్యకారులు గత కొంతకాలంగా పరిశీలన చేయగా రాత్రి ఒక ఆయిల్ ట్యాంకర్ 24 వేల లీటర్లు ఉన్న విష ద్రవాలను పైపు ద్వారా సముద్రంలోకి విడుదల చేయడాని చూసి మత్స్యకారులు ఆందోళన చేశారు. మత్స్యకారుల ఆందోళనకు సిఐటియు కాకినాడ రూరల్ మండల కార్యదర్శి టి రాజా, చింతపల్లి అజయ్ కుమార్ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా తొట్టిపూడి రాజా, చింతపల్లి అజయ్ కుమార్ మాట్లాడుతూ మత్స్యకారులు గత కొంతకాలంగా వేటకి వెళుతున్న సముద్రం లోపలికి 34 కిలోమీటర్ల లోపలికి వెళ్తే గాని వేటపడట్లేదని ఆందోళన చెందారన్నారు. ఈ కాలంలో అనేక చేపలు తాబేలు జీవులు చనిపోవడానికి ముఖ్య కారణం ఈ విష ద్రవ్యాలన్నారు. మూసివేసిన పరిశ్రమలోకి లారీ ట్యాంకర్ల ద్వారా విష ద్రవాలను వ్యర్థాలను తీసుకుని వచ్చి సముద్రంలో కలపడం అనేది ఈ పర్యావరణాన్ని పూర్తిగా నాశనం చేయడం అన్నారు. సముద్రంలోకి టూరిజం పేరుతో వేలాదిమంది చిన్నపిల్లల నుండి పెద్దల వరకు కాకినాడ బీచ్ కి వస్తూ ఉంటారని, విష ద్రవాలు గాలి ద్వారా పిలిస్తేనే ఉండలేని పరిస్థితిలో సముద్రం నీటిలో కలిసిపోయి బీచ్ కి వెళ్లే ప్రతి ఒక్కరికి అనేక రోగాలకు కారణం అవుతున్నారన్నారు. ఇదొక పెద్ద మాఫియా అని, తక్షణం ఈ మాఫియాపై సిబిఐ విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులు ప్రజలు ప్రాణాలతో చెలగాటం వాడుతున్న ఈ మాఫియా పై కఠినమైన శిక్షలు అమలు చేయాలన్నారు. కాకినాడ రూరల్ లో ఉన్న అన్ని పరిశ్రమలను పరిశీలించి విడుదల చేస్తున్న ద్రవాలను, వ్యర్థాలను పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పూర్తిస్థాయి విచారణ జరిపి రిపోర్టు జిల్లా అధికారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సముద్ర తీర ప్రాంతంలో దివిస్ అరబిందో వంటి ఫార్మా కంపెనీలు విడుదల చేసే వ్యర్థాలువలనే మత్స్యకారులకు వేట అందుబాటులో ఉండటం లేదని మత్స్యకారుల ఆందోళన చేస్తే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వచ్చి మూడు నెలల్లో సమస్య పరిష్కరిస్తామని హామీఇచ్చి నేటికీపరిష్కారం చేయలేదన్నారు. విషద్రవాలను సముద్రంలో కలిపే లారీలను సీజ్ చేయడంతో పాటు పరిశ్రమ యాజమానిని దీనికి సంబంధించిన అందరిపైన ఎఫ్ఐఆర్ వేసి పూర్తి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.



## నిత్యా అన్నదాన పథకానికి విరాళాలు

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్:** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి నిత్యాన్నదాన పథకానికి గురువారం తణుకుకు చెందిన జొన్నలగడ్డ శ్రీ రామచంద్రమూర్తి, బాల త్రిపుర సుందరి మరియు వారి కుటుంబ సభ్యులు రూ. 25,001లు; కొత్తపల్లెకు చెందిన మద్దాల వెంకట మురళి గోపాలకృష్ణ, నాగ దుర్గ వేణి, వారి కుటుంబ సభ్యులు రూ. 25,116లు విరాళంగా సమర్పించారు. వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శేష వస్త్రములతో సత్కరించారు. చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

# జనసేనలో భారీగా మహిళలు చేరికలు

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
ఎంపీ ఉదయ్ అభివృద్ధి పనులకు ఆకర్షితులై...



తుని,మేజర్‌న్యూస్ :కూటమి నేతలతో తుని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ మరింత మందికి చేరువయ్యాలా జనసేన పార్టీని ముందుకు తీసుకెళ్తామని జనసేన పార్టీ రాష్ట్ర ప్రోగ్రాం ఆర్గనైజింగ్ సెక్రటరీ నల్లం శ్రీనివాస్ (బుల్లెట్ వాసు) అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి , జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తుని నియోజవర్గానికి చెందిన వైయస్సార్ పార్టీ మహిళలు పెద్ద ఎత్తున జనసేన పార్టీలో గురువారం తుని జనసేన పార్టీ కార్యాలయంలో చేరారు. ఈ చేరికలు జనసేన పార్టీకి మరింత బలం చేకూర్చాయని నాయకులు, మేధావులు చర్చిస్తున్నారు. జనసేన పార్టీ ప్రోగ్రాం ఆర్గనైజింగ్ సెక్రటరీ నల్లం శ్రీనివాస్ నేతృత్వంలో పెద్ద ఎత్తున మహిళలు జనసేన పార్టీలో చేరికల కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేయబడింది.వీర మహిళా విభాగం నాయకురాలు కసిరెడ్డి దుర్గారత్నం సమక్షంలో పెద్ద ఎత్తున మహిళలు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో జరుగుతున్న సంక్షేమ అభివృద్ధి పనులపై తమకు పూర్తినమ్మకం ఉందని ప్రజాసమస్యల పరిష్కారం కోసం తాము కూడా క్రియాశీలకంగా పని చేస్తామని ఈ సందర్భంగా పార్టీలో చేరిన మహిళలు తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసే దిశగా జనసేనాని ఇటీవల ఇచ్చిన పిలుపుమేరకు క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలు ఊపందుకుంటున్న తరుణంలో వైయస్సార్ పార్టీ నుంచి పెద్ద ఎత్తున ఈ మహిళలు చేరికలు తుని నియోజకవర్గంలో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. స్థానిక సమస్యలపై పోరాడుతూ, ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు కృషి చేస్తామని వీర మహిళా విభాగం నాయకురాలు దుర్గారత్నం పేర్కొన్నారు. ఈ సంఘటన కాకినాడ జిల్లా జనసేన శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అద్దేపల్లి బాలాజీ, భోణం చిన్నబాబు , దండెం రామకృష్ణ, కోటనందూరు మండల అధ్యక్షులు పెదపాత్రుని శ్రీనివాస్, వీర మహిళ వినాయకమ్మ, చిన్నారి, వేగిశెట్టి రమణ, శ్రీనివాస్, సురేష్ ,ప్రకాష్, గిరి స్వామి, నవీన్ ,ఉదయ్, వీర కృష్ణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ రాజ్ శాఖలో మెరుగైన పాలన

- డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్:** పంచాయతీరాజ్ శాఖలో మెరుగైన పాలనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూలు పేర్కొన్నారు. గురువారం పెద్దాపురం పట్టణంలో డిడిఓ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ చిత్తూరు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా డిడిఓ కార్యాలయాలను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న సందర్భంగా డిడిఓ ఎం.శ్యామల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రారంభ కార్యక్రమానికి డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూలు వర్చువల్ మీటింగ్‌కు హాజరై డిడిఓ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం అజెండాగా పనిచేస్తుందని, వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కె.శ్రీరమణి, డ్వామా పిడి అడపా వెంకటలక్ష్మి, డిఎల్‌పిఓ ఎం.బాలామణి, పెద్దాపురం ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ, కూటమి నాయకులు, డివిజన్‌లోని 11 మండలాల ఎంపిడిఓలు, డిప్యూటి ఎంపిడిఓలు, పంచాయతీ సెక్రటరీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్విజ్ పోటీలో శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రిలయన్స్ దీరుబాయ్ అంబానీ జిల్లాస్థాయి క్విజ్ పోటీలో రావులపాలెం శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ప్రిన్సిపాల్ జగదీష్ తెలిపిన వివరాలు ప్రకారం తమ పాఠశాలకు చెందిన కె.గ్రీష్మా, ఎన్.దీక్షిత అను విద్యార్థులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థాయిలో 3వ స్థానాన్ని సాధించారని, ఈ ఇద్దరు విద్యార్థులు, క్విజ్ పోటీలో వారి నైపుణ్యంతో అద్భుత ప్రతిభను కనుపరచి ఆత్మవిశ్వాసంతో పోటీలో పాల్గొని జిల్లా స్థాయిలో మూడవ స్థానం కైవసం చేసుకున్నట్లు వారు తెలిపారు. జిల్లాస్థాయిలో ఘనత సాధించిన ఇరువురికి సైకిలును బహుమతిగా అందించారు. ఇంతటి గొప్ప ప్రతిభను కనుపరచిన విద్యార్థులను వారు అభినందిస్తూ, భవిష్యతులో వీరు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రీజినల్ ఇంచార్జి నరేష్ ప్రత్యేకంగా అభినందిచారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ నాగేంద్ర, సి బ్యాచ్ ఇంచార్జి వై.ఎస్.ఎన్.మూర్తి, ఏవో రాజు, ప్రైమరీ ఇంచార్జి కుమారి, ప్రీ ప్రైమరీ ఇంచార్జి రాజేశ్వరి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఛండీహెూమంలో పాల్గొన్న భక్తులు



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు గురువారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవార్కి పౌర్ణమి సందర్భంగా ఛండీహెూమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాద శర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి,ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, క్రాంతివీర్, గౌరి, వరహాలు, లోవ,శివ తదితరులు పాల్గొన్నారు. అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు పులిహెూర ప్రసాద వితరణ చేశారు.